


గురువారం 17 జూలై 2025 పేజీలు : 10

## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై సమీక్షించిన కలెక్టర్



ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై ఎక్సైజ్-పర్యాటక సంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు ఎప్పటికప్పుడు ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ తనకు స్పష్టమైన ఆదేశాలు సలహాలు సూచనలు అందజేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గం పెంట్లవెల్లి మండల పరిధిలోని జటప్రోలు రైతు వేదికలో ఈనెల 18(శుక్రవారం) రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జటప్రోల్ లో పర్యటన సందర్భంగా సంబంధిత జిల్లా స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సమీక్ష సమావేశం నిర్వహించారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందించాలి



ప్రభుత్వ పాఠశాలలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందించాలని యుటిఎఫ్ మాజీ జిల్లా అధ్యక్షులు ఏ.పీ మల్లయ్య అన్నారు. ఊరుకొండ పేటలో బుధవారం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హబీబ్ ఉన్నిసా ఆధ్వర్యంలో డివిజన్ బాలోత్సవ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన విద్యావేత్త ,సీనియర్ రిటైర్డ్ అద్యాపకులు, యుటిఎఫ్ రాష్ట్ర మాజీ గౌరవ అధ్యక్షులు ఏ.పీ మల్లయ్య మాట్లాడుతూ విద్యార్థులను యంత్రాలుగా చూడకుండా ఆటలు పాటల ద్వారా వారిలో మానసిక ఉల్లాసాన్ని ఇనుముడింపజేసి, సృజనాత్మకతను పెంపొందించాలన్నారు. బట్టి పద్ధతికి స్వస్తి పలికి, ఆటల పాటల ద్వారా వారిలో మానసిక ఉల్లాసాన్ని నింపాలన్నారు

# ప్రభుత్వ పాఠశాలల ద్వారా పేదలకు నాణ్యమైన విద్య అందించాలి



విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ ధ్యేయమని విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీమతి యోగితా రాణా అన్నారు.ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్య నందించేందుకు ప్రభుత్వం అన్ని మౌలిక వసతులు కల్పిస్తుందని అన్నారు. బుధవారం మహబూబ్ నగర్ జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి మౌలిక వసతులు, విద్యార్థుల ఎన్ రోల్మెంట్,పదవ తరగతి ఫలితాలు, బోధనా పద్ధతులు పరిశీలించారు. అనంతరం మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా డి.ఈ. ఓ లు, ఎం. ఈ. ఓ లు, స్కూల్ కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ లు,సెక్టార్ అధికారులతో విద్యార్థుల ఎన్ రోల్ మెంట్, ఎస్.ఎస్.సి.లో ఫలితాలు, కె.జి.బి.వి,మోడల్ స్కూల్ లలో ఎస్.ఎస్.సి.ఫలితాలు సమీక్షించారు. కేంద్ర ప్రభుత్వం నేషనల్ అచీవ్ మెంట్ సర్వే, యాన్యువల్ స్టేటస్ ఆఫ్ ఎడ్యుకేషన్ రిపోర్ట్, పర్ఫామెన్స్ గ్రేడింగ్ ఇండికేటర్స్ గణాంకాల సర్వే ప్రకారం 2021 సంవత్సరం లో భారత దేశంలోని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో నాణ్యమైన విద్య లో 36 వ స్థానం నుండి 2024 లో పది స్థానాలు మెరుగు పడి 26 వ స్థానం కు చేరుకున్నట్లు, ఇంకా మెరుగుపరచాలని తెలిపారు.

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై సమీక్షించిన కలెక్టర్





-ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

-పర్యటన సజావుగా జరగడానికి శాఖల వారీగా బాధ్యతలు కేటాయింపు

-జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్ కర్నూల్ : జులై 16 ప్రజా జ్యోతి** ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై ఎక్సైజ్- పర్యాటక సంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు ఎప్పటికప్పుడు ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ తనకు స్పష్టమైన ఆదేశాలు సలహాలు సూచనలు అందజేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గం పెంట్లవెల్లి మండల పరిధిలోని జటప్రోలు రైతు వేదికలో ఈనెల 18(శుక్రవారం) రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జటప్రోల్ లో పర్యటన సందర్భంగా సంబంధిత జిల్లా స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయడానికి జిల్లా అధికారులకు వివిధ రకాల బాధ్యతలను అప్పగించామన్నారు. పర్యటనలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ప్రణాళికా బద్దంగా విధులు నిర్వహించి అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని విధులను కేటాయించిన అధికారులను ఆదేశించారు.ప్రతి విభాగానికి ఒక ప్రత్యేక అధికారి నియమించామని, వారు తమ చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటనలో భద్రత ఏర్పాట్లు,పోలీస్ బందోబస్తును పటిష్టంగా ఏర్పాటు చేయాలని,రోడ్ల మరమ్మత్తులు వెంటనే పూర్తి చేయాలని,స్వాగతం కోసం రెడ్ కార్పెట్ ఏర్పాటు చేయాలని,పర్యటన సమయంలో ఎటువంటి అంతరాయం లేకుండా నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించాలని,ప్రాంగణం ఆకర్షణీయంగా ఉండేలా పుష్పాలంకరణ, సుందరీకరణ చేయాలన్నారు.అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగపడేలా వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి అంబులెన్స్లు సిద్ధంగా ఉంచాలని, ప్రజలు,అధికారుల కోసం సీటింగ్ సదుపాయాలు, తాగునీటి సౌకర్యం,మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేయాలని,భద్రతా పరమైన ఏర్పాట్లలో భాగంగా సంబంధిత వారికి పాస్లు సమయానుసారం అందించాలని,సభకు అత్యధిక సంఖ్యలో మహిళలు,ప్రజలు హాజరవుతారని అందుకు అనుగుణంగా వసతులు ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.హెలిప్యాడ్ షెడ్యూలు ప్రకారం ఏర్పాటు చేసిన కార్యక్రమాల వద్ద ప్రోటోకాల్ మేరకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలను పకడ్బందీగా చేపట్టాలన్నారు.బహిరంగ సభకు వచ్చే ప్రజలు ఇబ్బంది పడకుండా ముందస్తు ప్రణాళికలు చేసుకోవాలని,అన్ని శాఖల అధికారులు ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ ఏర్పాట్లను పర్యవేక్షించాలని, పర్యటన సమయంలో అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి పర్యటన ప్రారంభం నుండి ముగింపు వరకు ఎలాంటి లోపాలు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. జిల్లాలోని అన్ని విభాగాలు సమన్వయంతో సమర్థవంతంగా విధులు నిర్వహించి,పర్యటనను విజయవంతం చేయాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం,ఆర్డీవో బన్సీలాల్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ అవకాశాలు దక్కని ఎన్నో కులాలు బీసీలలో ఉన్నాయి

**హైదరాబాద్ :** బంజారాహిల్స్ లోని తన నివాసంలో యూపీఎఫ్ నాయకులు, 72 కులాల ప్రతినిధులతో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సమావేశం అయ్యారు. ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ 25 వేల మంది బీసీలు ప్రజాప్రతినిధులు అయ్యే వరకు తెలంగాణ జాగృతి పోరాటం చేస్తుంది. ఆ 25 వేల పదవుల్లో సగం మంది మన ఆడబిడ్డలకే అవకాశం దక్కుతుంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే ఇప్పటి వరకు రాజకీయ అవకాశాలు దక్కని కులాలకు సబ్ కోటా కల్పించాలని అన్నారు.సర్పంచులు, ఎంపీపీలుగా ఇప్పటి వరకు రాజకీయ అవకాశాలు దక్కని ఎన్నో కులాలు బీసీలలో ఉన్నాయి.. బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచడం ఎంత ముఖ్యమో.. రాజకీయ అవకాశాలు దక్కని వారికి పదవులు దక్కేలా సబ్ కోటా ఇవ్వడమూ అంతే ముఖ్యం. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలంటే రాజ్యాంగ సవరణ చేయాలి.. అది కేంద్రం పరిధిలో ఉంటుంది.. రాష్ట్ర అసెంబ్లీ, కౌన్సిల్ పాస్ చేసిన బిల్లులు కేంద్రం వద్ద పెండింగ్ లో ఉన్నాయి. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ కేబినెట్ చేసిన సవరణ తీర్మానం గవర్నర్ వద్ద పెండింగ్ లో ఉన్నది.. గవర్నర్ గారు కేబినెట్ ప్రతిపాదనకు ఆమోదముద్ర వేసి గెజిట్ జారీ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు. గవర్నర్ ఆర్డినెన్స్ ఇచ్చినా రాష్ట్ర ప్రభుత్వం కేవియట్ వేయకుంటే ఎవరైనా కోర్టుకు వెళ్లి రిజర్వేషన్లకు అడ్డు తగిలే ప్రమాదమున్నది.. ఆ అవకాశం ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకోవాలి. రిజర్వేషన్లను పెంచుతూ చట్ట సవరణ చేసే అధికారం కేంద్రం పరిధిలో ఉంటే.. ఉన్న రిజర్వేషన్లలో సబ్ కేటగరైజేషన్ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానిదే. రాజకీయ అవకాశాలు దక్కని కులాల నుంచి సర్పంచులు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, మున్సిపల్ చైర్మన్ లు కావాలంటే సబ్ కేటగరైజేషన్ ఒక్కటే మార్గమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేవియెట్ వేయకుండా ఆర్డినెన్స్ ఇస్తే.. ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా పోరాడుతాం.. దీనిపై న్యాయ నిపుణులతో చర్చించి నిర్ణయం తీసుకుంటాం. ప్రభుత్వం ఫీ రీయింబర్స్ మెంట్ బకాయిలు ఇవ్వకుండా విద్యార్థులు, వారి తల్లిదండ్రులను వేధిస్తోంది.. వెంటనే రూ.8 వేల కోట్ల ఫీ రీయింబర్స్ మెంట్ బకాయిలు విడుదల చేయాలని అన్నారు.

## ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో సీట్లు సాధించిన అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులు

**కరీంనగర్ :** చక్కటి ప్రణాళికలు, నిరంతర పర్యవేక్షణతో విద్యను అందించడం ద్వారా ఘనవిజయాలను చాలా సులభంగా నమోదు చేయవచ్చని,విద్యార్థులకు చక్కటి భవిష్యత్తును అందించగలుగుతామని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో 2022 -23 10వ తరగతి బ్యాచ్ విద్యార్థులు భారతదేశంలోని అత్యున్నత విద్యాసంస్థల్లో సీట్లు సాధించడం ప్రత్యేక అభినందన సభను నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా నరేందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాల ప్రారంభం నాటి నుండి విద్యార్థులకు ప్రాథమిక దశ నుండి ఐఐటీలో, నీట్ లో అత్యంత అనుభవజ్ఞులైన నిపుణులైన ఉపాధ్యాయులచే చక్కటి ఫౌండేషన్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఆ ఫౌండేషన్ ఫలితంగానే నేడు ప్రతిష్టాత్మక విద్యా సంస్థలైన ఐఐటి, ఎన్ఐటి, ట్రిపుల్ఐటి, ఎన్ఎఫ్ఐటి, ఎయిమ్స్ లలో సీట్లు సాధించారని హర్షం

## మండలంలో ఎమ్మెల్యే విస్తృత పర్యటన

**ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు, గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపనలు**



**జడ్చర్ల జులై 16 (ప్రజా జ్యోతి)** నియోజకవర్గ పరిధిలో నవాబుపేట మండలంలోనీ మంగళవారం ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి విస్తృతంగా పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన మండల పరిధిలోని పలు గ్రామాలలో రేకుల చౌడాపూర్, జంగమయ్యపల్లి గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేశారు. అలాగే దొడ్డిపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. జంగమయ్యపల్లి గ్రామంలో గ్రామీణ స్వరాజ్ పథకం అమల్లో భాగంగా శిక్షణకు ఎంపికైన మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేసి శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండల పరిధిలోని యన్మన్ గండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో పాఠశాల విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమాలలో ఎమ్మెల్యే వెంట మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆస్తుల కోసం ఫ్యామిలీ ఫైట్

**నల్గొండ :** నల్లగొండ జిల్లా మునుగోడు మండలం సింగారం గ్రామానికి చెందిన కోడి చంద్రయ్య, అంజమ్మ దంపతులకు కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఉన్న కొద్దిపాటి భూమిని సాగు చేసి ఇద్దరినీ పెంచి పెద్ద చేసి పెళ్లిళ్లు చేశాడు. కూతురు పెళ్లి సమయంలో ఇల్లు కానీ భూమిలో కొంత భాగం కానీ అమ్మి పెళ్లి చేయమని కొడుకు రాములు పెద్ద మనుషుల సమక్షంలో బాండ్ పేపర్ రాసి ఇచ్చాడు. అయితే పెళ్లికి కట్నంగా తామున్న ఇంటిని కూతురికి గిఫ్ట్ డీడ్ చేశాడు తండ్రి. కొద్ది రోజుల తర్వాత కొడుకు రాములు తల్లిదండ్రులిద్దరిని ఇంటి నుండి గెంటి వేయడంతో గ్రామంలో కిరాయి ఇంట్లో జీవనం సాగిస్తున్నారు. వృద్ధాప్యంలో ఉన్న తమకు కొడుకు రాములు ద్వారా మెయింటెనెన్స్ ఇప్పించాలని చంద్రయ్య దంపతులు ఆర్డిఓను కోరారు. అధికారుల ఆదేశాలు మేరకు ఉన్న భూమిలో కొంత భాగాన్ని కొడుకుకు ఇవ్వాలని, మిగిలిన భాగాన్ని తండ్రి చంద్రయ్య తీసుకునేలా గ్రామ పెద్దలు తీర్మానించారు. తిరిగి కొంతకాలంగా మిగిలిన భూమిని కూడా తనకు ఇవ్వాలంటూ వేధిస్తున్నాడని తండ్రి చంద్రయ్య వాపోతున్నాడు.వృద్ధాప్యంలో ఉన్న తమను? భూమికోసం కొడుకు రాములు ఇబ్బందులు పెడుతున్నాడంటూ మునుగోడు తాసిల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగాడు. ఇంటిని ఖాళీ చేయకుండా వ్యవసాయ భూమిలోకి రానివ్వకుండా ఇబ్బందులు పెడుతున్నాడని తల్లిదండ్రులు వాపోతు న్నారు. అధికారుల స్పందించి తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు. తల్లిదండ్రులు తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగగా, కొడుకు కూడా గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట ఫ్లెక్సీతో ధర్నాకు దిగాడు. చెల్లెలు అలివేలు వివాహానికి ముందే కొన్నేళ్లుగా ఉమ్మడిగా ఉంటున్న ఇంటిని తనకు తెలియకుండా తండ్రి చంద్రయ్య.. చెల్లెలు అలివేలు పేరిట గిఫ్ట్ డీడ్ చేశాడని కొడుకు రాములు వాపోతున్నాడు. అధికారులకు ఎప్పుడు సమాచారం ఇచ్చి ఇంటిని ఖాళీ చేయాలంటూ తన తండ్రి తనను ఇబ్బందులు పెడుతున్నాడని రాములు అంటున్నాడు. ఇంటిని ఖాళీ చేయాలనీ పోలీసులతో ఇబ్బందులు పెడుతున్నాడని రాములు వాపోయాడు. ఈ వివాదంపై కోర్టును ఆశ్రయిస్తానని రాములు చెబుతున్నాడు.

# బీసీ ముఖ్యమంత్రిని చేసే దమ్ము కాంగ్రెస్,బీఆర్ఎస్ కు ఉన్నదా?

**బీసీలు స్థానిక సంస్థలకే పరిమితమా?**

**అసెంబ్లీ, పార్లమెంటులో బీసీల సీట్లు ఎవరు కబ్జా చేస్తున్నరు?**

**బీసీలేమో పంచాయతీలకు, అసెంబ్లీ,పార్లమెంటుకు మీరా?**

**ఆధిపత్య రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ గా మారిన బీఆర్ఎస్, కాంగ్రెస్**



నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి 16 జూలై ( ప్రజా జ్యోతి): స్థానిక సంస్థల రిజర్వేషన్ల పేరుతో మరో సారి బీసీలను కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తుందని బీఎస్పీ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్ ఆరోపించారు.బుధవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను బీఎస్పీ స్వాగతిస్తుందన్నారు. కానీ కాంగ్రెస్,బీఆర్ఎస్ పార్టీలకు బీసీ అభ్యర్థిని ముఖ్యమంత్రిని చేసే దమ్ము ఉన్నదా? అంటూ ప్రశ్నించారు. బీసీ లకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ తేవడం కాదు అసెంబ్లీ,పార్లమెంటులో వారి జనాభా నిష్పత్తి ప్రకారం సీట్లు ఎందుకు ఇవ్వడం లేదన్నారు.కేవలం ఎంపీటీసీ,సర్పంచులకే బీసీలను పరిమితం చేసి చట్ట సభల్లో బీసీల స్థానాలను ఆదిపత్య కుల పార్టీలైన కాంగ్రెస్,బీజేపీ,బీఆర్ ఎస్ కబ్జా చేసి తీరని అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు.అసెంబ్లీ,పార్లమెంటుకు ఆధిపత్య కులాలు పోవాలె,స్థానిక సంస్థల్లో బీసీలు ఉండాలా? కాంగ్రెస్ చెప్పే సామాజిక న్యాయం ఇదేనా అంటూ ప్రశ్నించారు. ఇప్పటికైనా ఆధిపత్య కుల పార్టీలైన కాంగ్రెస్,బీఆర్ఎస్,బీజేపీ పార్టీలను నమ్మి మోసపోవద్దని, అన్ని వర్గాలకు సామాజిక న్యాయం, జనాబా నిష్పత్తి ప్రకారం సీట్లు కేవలం బీఎస్పీ తోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఈసీ మెంబర్ జుట్ల నరేందర్, జిల్లా ఉపాధ్యక్షులు చంద్రయ్య,జిల్లా కార్యదర్శి బండారి చంద్ర శేఖర్, జిల్లా ఈసీ మెంబర్ అశోక్, మక్తల్ అసెంబ్లీ ఇంచార్జ్ పాలెం వెంకటయ్య, జిల్లా నాయకులు బస్వరాజ్, పేట అసెంబ్లీ కోశాధికారి రమేష్, బీఎస్పీ నాయకులు గౌతం, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందించాలి





**యుటిఎఫ్ జిల్లా మాజీ అధ్యక్షులు ఏ.పీ మల్లయ్య**

**ఊరుకొండ పేటలో ఉచిత ట్యూషన్ సెంటర్ ప్రారంభం**

**కల్వకుర్తి, జులై 16 (ప్రజా జ్యోతి):** ప్రభుత్వ పాఠశాలలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందించాలని యుటిఎఫ్ మాజీ జిల్లా అధ్యక్షులు ఏ.పీ మల్లయ్య అన్నారు. ఊరుకొండ పేటలో బుధవారం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హబీబ్ ఉన్నిసా ఆధ్వర్యంలో డివిజన్ బాలోత్సవ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన విద్యావేత్త ,సీనియర్ రిటైర్డ్ అద్యాపకులు, యుటిఎఫ్ రాష్ట్ర మాజీ గౌరవ అధ్యక్షులు ఏ.పీ మల్లయ్య మాట్లాడుతూ విద్యార్థులను యంత్రాలుగా చూడకుండా ఆటలు పాటల ద్వారా వారిలో మానసిక ఉల్లాసాన్ని ఇనుముడింపజేసి, సృజనాత్మకతను పెంపొందించాలన్నారు. బట్టి పద్ధతికి స్వస్తి పలికి, ఆటల పాటల ద్వారా వారిలో మానసిక ఉల్లాసాన్ని నింపాలన్నారు. విశ్వ మానవ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మస్తాన్ రావు గొప్ప మానవతావాది అని అన్నారు. ప్రధానోపాధ్యాయురాలు హబీబునిసా మాట్లాడుతూ విద్యార్థుల అభివృద్ధి,జీవన నైపుణ్యాలను పెంపొందించేందుకు కల్వకుర్తి బాలోత్సవ కమిటీ ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయుడిగా పదవి విరమణ పొందిన చెన్నయ్య కల్వకుర్తి బాలోత్సవ కమిటీ చొరవతో ఈ ఊరి విద్యార్థుల పై ప్రేమతో ట్యూషన్ సెంటర్ లను ప్రారంభించడం హర్షించదగిన విషయం అన్నారు. వీటి ద్వారా విద్యార్థులు విద్యా జ్ఞానంతో పాటు దేశభక్తి మానవీయ విలువలు పెంపొందించుకొని శాస్త్రీయ అవగాహనతో మెలగాలని వీటితోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు మహనీయుల చరిత్ర ,గాథలు చదవాలని సూచించారు. విద్యార్థులకు ఉచిత ట్యూషన్ సెంటర్ ప్రారంభం జడ్పీహెచ్ఎస్ ఊర్కొండ పేట ప్రధాన ఉపాధ్యాయురాలు హబీబ్ ఉన్నిసా బేగం అధ్యక్షతన ఉచిత ట్యూషన్ సెంటర్ ను ప్రారంభించారు. విద్యార్థులకు మానసిక సృజనాత్మకతను పెంపొందించడానికి ఇంగ్లీష్ ,తెలుగు, గణితం శాస్త్రాలలో చదవడంతో పాటు అర్థం , పరమార్థం తెలియజేసేలా ఈ ట్యూషన్ సెంటర్ ఉపయోగపడుతుందన్నారు. ప్రస్తుతం సమాజం అనేక రుగ్మతలతో నిండినదని, సెల్ ఫోన్ల వల్ల విద్యార్థులు తమ జీవితాలను కోల్పోతున్నారని వాపోయారు. అనంతరం కల్వకుర్తి బాలోత్సవ కమిటీ కన్వీనర్ చెన్నయ్య మాట్లాడుతూ విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఇష్టంతో కష్టపడి చదివి ప్రైవేటు విద్యార్థులకు దీటుగా ఎదగాలని తల్లిదండ్రులు కన్న కలలను సహకారం చేయాలనారు, రాష్ట్రంలో మన జిల్లాకు వన్నెస్తారని విద్యార్థులను కోరారు. ట్యూషన్ అధ్యాపకులకు గౌరవితనంగా విశ్వ మానవ సంక్షేమ సంఘం నుండి 2000 రూపాయలు పారితోషికంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతిరోజు సాయంత్రం 5:30 నుండి 7:30 వరకు ట్యూషన్ సెంటర్ లు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో సి.పాండయ్య, కుమారి,ట్యూషన్ మాస్టర్ లు సమీనా బేగం, సీమా తబస్సు0 తదితరులు పాల్గొన్నారు.


## రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**వనపర్తి ప్రతినిధి, జులై 16 (ప్రజా జ్యోతి):** భూ భారతి చట్టం ప్రకారం రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించడంలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తహసీల్దార్లను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ సమావేశ మందిరంలో తహశీల్దార్ల, డిటీ లు, ఆర్ ఐ, ఆపరేటర్లతో రెవెన్యూ దరఖాస్తుల పరిష్కారం పై సమీక్ష నిర్వహించారు. మండలాల వారీగా ఎన్ని దరఖాస్తులు పరిష్కారమయ్యాయి ఇంకా ఎన్ని పెండింగ్లో ఉన్నాయనే విషయాన్ని పరిశీలించి సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి చట్టం ప్రకారం రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించడంలో వేగం పెంచాలని ఆదేశించారు. ఈ విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించరాదని సూచించారు. ఆగస్టు 15 నాటికి ఏ ఒక్క దరఖాస్తు పెండింగ్ లేకుండా చూసుకోవాలని ప్రభుత్వం నుండి ఆదేశాలు ఉన్నట్లు తెలిపారు. అందువల్ల వచ్చిన దరఖాస్తులను ఆన్లైన్ లో నమోదు చేసుకొని అవసరమైన వారికి వెంటనే నోటీసులు పంపించాలని సూచించారు. ప్రజలు దరఖాస్తు చేసిన సమస్యల పరిష్కారానికి క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టాలని, నూతన భూభారతి చట్టం మేరకు సమస్యలు తక్షణమే పరిష్కరించాల్సిందిగా సూచించారు. చాలా దరఖాస్తులు తహసిల్దార్ లాగిన్ లోనే పరిష్కరించవచ్చని వాటిని త్వరగా పరిష్కరించాలని సూచించారు. ఆర్డీఓ లాగిన్ కు పంపించాల్సింది ఆర్డీఓ కు మిగిలినవి కలెక్టర్ లాగిన్ కు పంపించాలని ఆదేశించారు. అన్ని దరఖాస్తులకు తప్పకుండా రికార్డులు పెట్టాలని, ఒకవేళ ఏదైనా దరఖాస్తును తిరస్కరించాల్సి ఉంటే స్పీకింగ్ ఆర్డర్ ద్వారా తిరస్కరించి దరఖాస్తు దారుకు ఇవ్వాల్సి ఉంటుందన్నారు. దరఖాస్తులను పరిష్కరించే ప్రక్రియ వేగవంతం చేయాలని సూచించారు. ఈ విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించరాదని సూచించారు. సమావేశంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, తాసిల్దార్లు, డిటీ లు, ఆర్ ఐ, ఆపరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలో భ్రమరాంబ మల్లికార్జున స్వామి పల్లకి సేవకు పూజలు..



**దేవరకద్ర జులై 16 ప్రజా జ్యోతి** కర్ణాటక రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా పరిధిలో కొరలి గ్రామానికి చెందిన భక్తులు పాదయాత్ర చేసుకుంటూ శ్రీశైలం వెళ్లి తిరుగు ప్రయాణంలో బుధవారం రాత్రి మండల కేంద్రంలోని స్థానిక శివాలయంలో భ్రమరాంబ మల్లికార్జున స్వామి పల్లకి సేవకు అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. తదుపరి ఆలయంలో భజన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు కూడా భ్రమరాంబ మల్లికార్జున స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. భ్రమరాంబ మల్లికార్జున స్వామి పల్లకి సేవను తిరిగి వారి సొంత గ్రామానికి తీసుకొని వెళ్లడం జరుగుతుందని అర్చకులు నాగరాజు తెలిపారు.

# మహిళా సాధికారతపై అవగాహన



**వనపర్తి ప్రతినిధి, జూలై 16 (ప్రజా జ్యోతి):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు అందించే అన్ని రకాల పథకాలు, రుణాలు, బీమా సదుపాయాలపై అవగాహన కలిగి ఉండాలనీ మహిళా సాధికారత శాఖ కేంద్రం ఫైనాన్షియల్ లిట్రసి సుమ, జెండర్ స్పెషలిస్ట్ సలోమి లు సూచించారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ మహిళా సాధికారత కేంద్రం అధ్వర్యంలో బుధవారం పెబ్బేరు పట్టణంలోనీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బాలింతలకు, గర్భిణీలకు ప్రభుత్వాల పథకాలపై మహిళా సాధికారతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు అందించే అన్ని రకాల పథకాలు, రుణాలు, బీమా సదుపాయాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వాలు తక్కువ వడ్డీకే రుణాలను అందిస్తాయని, మహిళలు బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని వారికి వివరించారు. సుకన్య సమృద్ధి యోజన, పీఎం జీవన్ జ్యోతి ప్రయోజనాలపై మహిళలకు అవగాహన కల్పించారు. అదే విధంగా సైబర్ క్రైమ్, మహిళల చట్టాలు, బాల్య వివాహాల నిర్మూలనపై ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ఆర్థిక అక్షరాస్యతను ప్రజల్లో పెంపొందించడానికి ఆర్థిక మోసాలను అరికట్టడానికి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు వివరించారు. ఈ కార్యక్రమంలో ఫైనాన్షియల్ స్పెషలిస్ట్ సుమ, జెండర్ స్పెషలిస్ట్ సలోమి, ఆరోగ్య కేంద్రం సిబ్బంది, గర్భిణీలు, బాలింతలు, మహిళలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సైన్స్,గణితం అంటే భయం తొలగాలి

**జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కన్వీనర్ కోయ వెంకటేశ్వర రావు**




**కల్వకుర్తి జూలై 16 (ప్రజా జ్యోతి):** కల్వకుర్తి మండలం మార్చాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సైన్సు మరియు శాస్త్రీయత అలాగే గణితంలో మెలకువలు అనే అంశాలపై ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థులకు జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కన్వీనర్ కోయ వెంకటేశ్వర రావు అవగాహన కల్పించారు.సులువుగా గణితం చేయడం గణితం అంటే భయం పోగొట్టడం తదితర అంశాలను కూలంకషంగా తగిన ఉదాహరణలతో వివరించి విద్యార్థులకు చక్కని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కన్వీనర్ కోయ వెంకటేశ్వర రావు మరియు గణిత నిపుణులు చంద్రయ్య నల్లగొండ జిల్లా జీవీ సభ్యులు కరీం,జిల్లా జనవిజ్ఞాన వేదిక అధ్యక్షులు చంద్రశేఖర్ కార్యదర్శి నెహ్రూ ప్రసాద్ లు ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు సూచనలు చేశారు.గ్రామ పెద్దలు తలుసాని కిషోర్ సమకూర్చిన గణితం సులువుగా రావడానికి క్యాలిక్యులేటర్ గేమ్స్ అనే పుస్తకాలను 200 విద్యార్థులకు అందించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీలత,శ్రీనివాసులు, శ్యామల దేవి, ఆనంద రెడ్డి, నారాయణ గౌడ్, నరసింహ , పాండు ,యాదయ్య గౌడ్ నరసింహ గౌడ్ మన్నూర్, ప్రభావతి ,మహేష్, జైపాల్ ,దాసు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరంగా కృషి చేస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్



**దేవరకద్ర జూలై 16 ప్రజా జ్యోతి** దేవరకద్ర నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసము స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి నిరంతరంగా కృషి చేస్తున్నారు. జిఎంఆర్ ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి ఇప్పటివరకు ఆలు పెరగని నాయకుడిగా ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోవడం జరుగుతుంది. నియోజకవర్గంలో అన్ని మండలాల్లో ప్రజా సమస్యలు ఏమైనా ఉంటే కూడా వెంటనే పరిష్కారం చేసినందుకు అక్కడికక్కడే సంతకాలు పెట్టి చేస్తున్నారు. గతంలో ఏ నాయకుడు కూడా ఇలా చేయలేదని ప్రజలు అంటున్నారు. ప్రజా ఉండి అధికారంతో సమస్యలను పరిష్కారం చేస్తున్నారు. వానొచ్చిన ఎండ వచ్చిన 24 గంటల పాటు స్థానిక ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రజాసేవకే అంకితమై ఉన్నారు. ఇలాంటి ఎమ్మెల్యే నియోజకవర్గ ప్రజలకు దొరకడం అదృష్టమని ప్రజలు అంటున్నారు. దేవరకద్ర నియోజకవర్గానికి కొత్తగా రెండు కంపెనీలు తీసుకుని రావడం జరుగుతుంది. ఒకటి బ్రహ్మాస్ కంపెనీ, మరొకటి డ్రై పోర్ట్ కంపెనీ ఇవి రెండు వస్తే నియోజకవర్గ కేంద్రంలో ప్రజలు చాలామంది జీవనోపాధి లభిస్తుందని ఆయన అన్నారు. తన వృత్తి ధర్మాన్ని కూడా పక్కకు పెట్టి ప్రజాసేవ చేయడానికి ముందుకు రావడం జిఎంఆర్ చేసిన అదృష్టమని ప్రజలు అంటున్నారు. నియోజకవర్గ కేంద్రంలో వంద పడకల ఆసుపత్రి, కోర్టు విద్యార్థుల కోసం డిగ్రీ కళాశాల ఇవన్నీ కూడా తీసుకురావడం జరుగుతుందని ఆయన చెప్పారు. మంచి మనసున్న మచ్చలేని నాయకుడు జిఎంఆర్ అని ప్రజలు అంటున్నారు.లరి

# రైతులు సరైన వ్యక్తులకు తమ పంటలను అమ్ముకోవాలి

రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు

ఎస్ పి గైక్వాడ్ వైభవ్ రఘునాథ్



**నాగర్ కర్నూల్ : జూలై 16ప్రజా జ్యోతి** రైతులు తాము పండించిన పంటలను సరైన వ్యక్తులకు అమ్ముకోవాలని, రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ అన్నారు.బిజినపల్లి మండలం ఖానాపూర్ గ్రామం చెందిన ఆంజనేయులు అనే వ్యక్తి నందివడ్డేమాన్, ఖానాపూర్, నల్లవెల్లి గ్రామాల చెందిన రైతుల నుంచి మొక్కలు కొనుగోలుచేసి దాదాపుగా56 మంది రైతులకు సుమారుగా కోటి రూపాయల వరకు చెల్లించవలసి ఉండగా ఆంజనేయులు డబ్బులు ఇవ్వకుండా రైతులు ఇబ్బందులు గురి చేయడంతో గత రెండు నెలల క్రితం రైతులందరూ జిల్లా ఎస్పీని కలిసి తమకు న్యాయం చేయమని కోరగా వెంటనే స్పందించిన ఎస్పీ సిసిఎస్ ఎస్.ఐ శంకర్,నాటి సి.ఐ కనకయ్య గౌడ్ ను సమస్య పరిశీలించి రైతులకు న్యాయం చేయాలని ఆదేశించడంతో బుధవారం 56 మంది రైతులకు వారికి ఇవ్వవలసిన డబ్బులలో 60% డబ్బులను ఆంజనేయులు నుండి సమకూర్చి బాధిత రైతులకు అందించడంతో రైతులందరూ ఆనందాన్ని వ్యక్తపరచి ఎస్.పి కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నమ్మకం లేని వ్యక్తులకు పండించిన ధాన్యాన్ని మ్మవద్దని రైతులు జాగ్రత్తతో మెలిగి సరైన వ్యక్తులకు ధాన్యాన్ని అమ్ముకోవాలని, రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రైతుల సమస్య పరిష్కారానికి కృషిచేసిన సిసిఎస్ ఇన్స్పెక్టర్ శంకర్ ను,అప్పటి సి.ఐ కనకయ్య గౌడ్, బిజినపల్లి ఎస్సై శ్రీనివాసులు, సిబ్బందిని ఎస్ పి అభినందించారు.

## పాలమూరు యూనివర్సిటీకి విచ్చేసిన విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రాణా, టెక్నికల్ విద్య కమిషనర్ దేవ సేన



**మహబూబ్ నగర్ జూలై 16 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** పాలమూరు యూనివర్సిటీ ని విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రాణా, టెక్నికల్ విద్య కమిషనర్ ఏ దేవ సేన లు సందర్శించారు. ఇటీవల ప్రభుత్వం పాలమూరు యూనివర్సిటీకి లా అండ్ ఇంజనీరింగ్ కాలేజీ మంజూరు చేసిన విషయం విధితమే. ఈ సందర్భంగా పాలమూరు యూనివర్సిటీలో గల విద్యార్థులకు ఏ విధంగా సౌకర్యాలు అందుతున్నాయో అని స్పోర్ట్స్ కాంప్లెక్స్ ని, గ్రీనరీని, లైబ్రరీలో బుక్సును, హాస్టల్స్ ను తదితర అంశాలను వీసీ ఆచార్య జీఎన్ శ్రీనివాస్, రిజిస్ట్రార్ ఆచార్య పూసరమేష్ బాబు లతో కలిసి పరిశీలించారు. యూనివర్సిటీలో అన్ని సౌకర్యాలు మెరుగ్గా ఉన్నాయని, ఆహ్లాదకర వాతావరణం ఉందని కితాబులిచ్చారు. ఈ కార్యక్రమం లో స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నవీన్ నికోలస్, డాక్టర్ మధుసూదన్ రెడ్డి, డాక్టర్ కర్నాకర్ రెడ్డి, డాక్టర్ రవికాంత్, బోధన బోధనేతర సిబ్బంది ఉన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల ద్వారా పేదలకు నాణ్యమైన విద్య అందించాలి

: విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రాణా

??మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా విద్యా శాఖ డి. ఈ . ఓ లు, ఎం. ఈ. ఓ.లు,హెచ్.ఎం.లు,సెక్టార్ అధికారులతో సమీక్ష సమావేశం



విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ ధ్యేయమని విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీమతి యోగితా రాణా అన్నారు.ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్య నందించేందుకు ప్రభుత్వం అన్ని మౌలిక వసతులు కల్పిస్తుందని అన్నారు. బుధవారం మహబూబ్ నగర్ జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి మౌలిక వసతులు, విద్యార్థుల ఎన్ రోల్మెంట్,పదవ తరగతి ఫలితాలు, బోధనా పద్ధతులు పరిశీలించారు. అనంతరం మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా డి.ఈ. ఓ లు, ఎం. ఈ. ఓ లు, స్కూల్ కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ లు,సెక్టార్ అధికారులతో విద్యార్థుల ఎన్ రోల్ మెంట్, ఎస్.ఎస్.సి.లో ఫలితాలు, కె.జి.బి.వి.,మోడల్ స్కూల్ లలో ఎస్.ఎస్.సి.ఫలితాలు సమీక్షించారు. కేంద్ర ప్రభుత్వం నేషనల్ అచీవ్ మెంట్ సర్వే, యాన్యువల్ స్టేటస్ ఆఫ్ ఎడ్యుకేషన్ రిపోర్ట్, పర్ఫామెన్స్ గ్రేడింగ్ ఇండికేటర్స్ గణాంకాల సర్వే ప్రకారం 2021 సంవత్సరం లో భారత దేశంలోని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో నాణ్యమైన విద్య లో 36 వ స్థానం నుండి 2024 లో పది స్థానాలు మెరుగు పడి 26 వ స్థానం కు చేరుకున్నట్లు, ఇంకా మెరుగుపరచాలని తెలిపారు. రానున్న పది సంవత్సరం లలో వన్ ట్రిలియన్ ఎకానమీ గా రాష్ట్రం ను తీర్చిదిద్దే విధంగా ప్రభుత్వం ముందుకు వెళు తున్నందున ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాను రాష్ట్రం ను మరింత ముందుకు తీసుకు వెళ్లాలని అన్నారు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వం నుండి పాఠశాలల్లో సౌకర్యాల కల్పన కు నిధులు విడు దల చేస్తున్నట్లు, విద్య ప్రగతి లో ప్రభావం కనిపించాలని అన్నారు. ప్రభుత్వం విద్యా రంగంలో ప్రభుత్వం రూపొందిస్తున్న పాలసీ లు క్షేత్రస్థాయిలో అమలు బాధ్యత విద్యా శాఖ అధికారులు, ఉపాధ్యాయుల పై ఉందని అన్నారు. ఉన్నత విద్యార్హతలు, మంచి సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తున్నందున పేద కుటుంబాలు ఎక్కువ ఖర్చు తో ప్రైవేట్ పాఠశాలలకు పంపకుండా ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా చూడాలని అన్నారు. కేవలం జిల్లాలో పదవ తరగతి ఫలితాలు చూడకుండా ప్రతి మండలం, పాఠశాల,టీచర్,విద్యార్థి వారీగా విశ్లే సాధించాలని అన్నారు. ఉపాధ్యాయులు,విద్యార్థులు అత్యుత్తమ ఎక్స్ లెన్సీ దిశగా వెళ్లాలని అన్నారు. ప్రతి విద్యార్థి పై దృష్టి సారించాలని అన్నారు. ఫలితాల్లో సబ్జెక్ట్ వారీగా పరిశీలించి ఏ సబ్జెక్ట్ లో వంద అన్నారు. విద్యార్థుల సంఖ్య ప్రకారం టీచర్ నిష్పత్తి ఉండాలని అన్నారు. జిల్లాల వారీగా గత సంవత్సరం, ఈ విద్యా సంవత్సరం విద్యార్థుల ఎన్ రోల్ మెంట్ సమీక్షించారు విద్యార్థులను ఎన్ రోల్ మెంట్ యు డైస్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని అన్నారు. ఇందుకు ఆధార లేకుంటే మండల అదార్ సెంటర్ ద్వారా ఆధార్ నమోదు చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్ రోల్ అయిన విద్యార్థులు తిరిగి ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లకుండా చూడాలని అన్నారు. ఎన్ రోల్ మెంట్ అయిన విద్యార్థులను మానిటర్ చేయాలని అన్నారు. ముఖ్యంగా వనపర్తి జిల్లాలో, కొత్తకోట మండలం లో ఎన్ రోల్ మెంట్ పెరగడం పట్ల ఆమె విద్యా శాఖ అధికారులను అభినందించారు. ఎన్ రోల్ మెంట్ పెరిగిన పాఠశాలల్లో అదనపు తరగతి గదులు ఏర్పాటు చేసే యోచన ఉందని అన్నారు మూత పడి తిరిగి ఓపెన్ అయిన పాఠశాలలకు 2 లక్షల గ్రాంట్ స్టడీ మెటీరియల్, పెయింటింగ్,తదితర అవసరాలకు అంద చేస్తున్నట్లు తెలిపారు.ఎస్.జి.టి.లు అదనంగా ఉన్న వారిని ఉపయోగించుకోవాలని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు నుండి డిమాండ్ అనుసరించి రెసిడెన్షియల్ పాఠశాలలలో ఆరవ తరగతి లో ప్రవేశం పొందడానికి విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. రెసిడెన్షియల్, మోడల్,కె.జి.బి.వి విద్యార్థులకు నీట్, జె.ఈ.ఈ,ఎం.సెట్ లో ఖాన్ అకాడమీ,ఫిజిక్స్ అకాడమీ తో అవగాహన చేసుకుని వారికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు సమయం కు పాఠశాలలకు హాజరు కావాలని అన్నారు. విద్యార్థులకు ఫేషియల్ రికగ్నిషన్ ఆప్ లో హాజరు నమోదు చేస్తున్నట్లు, ఉపాధ్యాయులకు కూడా ప్రవేశ పెట్టనున్నట్లు తెలిపారు.ఒక లక్ష 12 వేల మంది ఉపాధ్యాయులకు 12 సంవత్సరం లలో మొదటి సారిగా డిజిటల్ ఎడ్యుకేషన్ అందించటానికి శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. కె.జి.బి. వి లలో చదివిన విద్యార్థులు పదవ తరగతి లో సాధించిన ఉత్తీర్ణత పలితాలకు మోడల్ స్కూల్ లో ఉత్తీర్ణత ఫలితాలకు చాలా తేడా ఉందని, మోడల్ స్కూల్ లలో ఉత్తీర్ణత తక్కువగా ఉందని అన్నారు. మోడల్ స్కూల్ లో ఎంట్రెన్స్ ద్వారా ప్రవేశం పొందిన మెరిట్ పిల్లలు మంచి ఫలితాలు సాధించాలని అన్నారు. ఇందుకు ఉపాధ్యాయులు బాధ్యత తీసుకోవాలని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలు మాదిరిగానే వాటితో సమానంగా కె.జి.బి.వి.లో ఫలితాలు సాధించాలని అన్నారు. మోడల్ స్కూల్ లలో జిల్లా వారీగా కూడా చాలా తేడా ఉందని మహబూబ్ నగర్ జిల్లాలో ఎస్.ఎస్.సి.లో మోడల్ స్కూల్ లలో 84 శాతం ఉంటే నాగర్ కర్నూలు లో 60 శాతం ఉందని అన్నారు. ఇందుకు ఉపాధ్యాయులు దృష్టి పెట్టాలని అన్నారు.కె.జి.బి. వి లో మౌలిక సదుపాయాలు, డిజిటల్ లాబ్ లు ఏర్పాటు చేసినట్లు, యాక్షన్ ప్లాన్ రూపొందించి మంచి రిజల్ట్ సాధించాలని అన్నారు. పాఠశాలల్లో మధ్యాహ్న వండించాలని,వంట ఏజెన్సీ వంట చేస్తున్న వారికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి తో సంప్రదించి హెల్త్ చెకప్ చేయాలని, వ్యక్తి గత పరిశుభ్రత పాటించాలని సూచించారు వంట గది వద్ద చెత్త ఉండ కూడదని అన్నారు. ఏ ఐ లాబ్ లు 250 పాఠశాలల్లో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ఉపాధ్యాయులు ఏ ఐ ద్వారా బోధన పై ఎక్కువ శ్రద్ధ వహించాలని అన్నారు. పిల్లలు వర్క్ బుక్ టీచర్ లు చెక్ చేయాలని అన్నారు. విద్యా శాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ మాట్లాడుతూ పాఠశాలలకు సక్రమంగా హాజరు కానీ పిల్లల్ని మానిటర్ చేయాలని, రిజిస్టర్ లు నిర్వహణ చేయాలని అన్నారు. పాఠశాలలకు హాజరు కాని విద్యార్థులను తల్లి దండ్రుల దృష్టికి తీసుకు వెళ్లి వారితో మాట్లాడి తిరిగి హాజరు అయ్యేలా చూడాలని అన్నారు. కె.జి.బి. వి లలో టీచింగ్ ఖాళీలు వుంటే గతంలో నిర్వహించిన పరీక్షలో వెయిటింగ్ లిస్టు నుండి జిల్లా కలెక్టర్ ఆమోదం తో భర్తీ చేయాలని అన్నారు. విద్యార్థులకు నోట్ బుక్స్ యూనిఫాం లు, వర్క్ బుక్స్ పంపిణీ ఆన్లైన్ లో మానిటర్ చేస్తున్నందున ఆప్ లో అప్డేట్ చేయాలని ఆదేశించారు. కె.జి.బి.వి.లలో అడ్మిషన్స్ త్వరగా పూర్తి చేయాలని,120 కె.జి.బి.వి.లు ఇంటర్మీడియట్ కు అప్ గ్రేడ్ అయినందున ఇంటర్ మీడియట్లో ఖాళీ గా ఉన్న సీట్లను,మిగతా తరగతిలో ఖాళీ సీతలనూ భర్తీ చేయాలని అన్నారు.కె.జి.బి.వి. లలో సివిల్ వర్క్ లు,సమగ్ర శిక్ష ద్వారా చేపట్టిన రిపేర్ పనులు ఏజెన్సీ ల తో సమీక్షించాలని అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ జిల్లాలో పాఠశాలలు ప్రారంభించిన నెల రోజులు ఇంగ్లీష్, తెలుగులో చదవడం, రాయడం,గణిత ప్రాథమిక భావనలు పై పునశ్చరణ నిర్వహించినట్లు తెలిపారు.ఉమ్మడి జిల్లాలో ఎస్.ఎస్.సి. రిజల్ట్ గత సంవత్సరం కంటే పెరిగాయని, నూరు శాతం సాధించేలా కృషి చేయాలని అన్నారు. ఓపెన్ స్కూల్ సొసైటీ పోస్టర్ ను విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, ఆవిష్కరణ చేశారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని ఎన్ రోల్ మెంట్ లో, పదవ తరగతి రిజల్ట్ లో మంచి ఫలితాలు సాధించిన మండలాల ఎం.ఈ. ఓ లను ఆమె సన్మానించారు. ఈ సమావేశం లో మహబూబ్ నగర్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,నారాయణ పేట జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్,అసిస్టెంట్ కలెక్టర్ ట్రైనీ ప్రణయ్ కుమార్ విద్యాశాఖ సంయుక్త సంచాలకులు వ

## పాము కాటుతో రైతు మృతి



**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జూలై 16 (ప్రజా జ్యోతి): ఇంట్లో** విశ్రాంతి తీసుకుంటున్న కథలప్ప(45) అనే వ్యక్తి పాము కాటు వేయగా చికిత్స కోసం మక్తల్ కు అంబులెన్స్ లో తీసుకొస్తుండగా మృతి చెందిన సంఘటన మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జక్లేర్ గ్రామంలో బుధవారం సాయంత్రం చోటు చేసుకుంది. వ్యవసాయ పనులకు వెళ్లి వచ్చి ఊరి చివరన ఉన్న తన ఇంట్లో విశ్రాంతి తీసుకుంటుండగా ఏదో కరిచి నట్టు అనిపించగా కరిచింది ఏందా అని ఇంట్లో వేతగ్గా కనిపించిన పాము చంపి బందువులు బాధితుని చికిత్సకై మక్తల్ ఆసుపత్రికి తీసుకువస్తుండగా చనిపోయినట్లు బంధువులు తెలిపారు. మృతునికి భార్య ముగ్గురు కొడుకులు ఉన్నట్లు సమాచారం.

## పాము కాటుకు వ్యక్తి మృతి

**16 జూలై 2025 ప్రజా జ్యోతి** వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం కొప్పునూరు గ్రామంలో అగ్గన్న గారి శ్రీనివాస్ రెడ్డి తండ్రి నరసింహారెడ్డి వయసు 45 సంవత్సరాలు బుధవారం సాయంకాలం పశువులను గడ్డి మేపుతుండగా ప్రమాదవశాత్తు పాము కరవడం జరిగింది .అది గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన కొల్లాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా అక్కడ డాక్టర్లు మా నుంచి కాదు నాగర్ కర్నూల్ తీసుకెళ్లండి అని సూచించడంతో నాగర్ కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి న వెంటనే చనిపోవడం జరిగింది ఇతనికి ఇద్దరు కుమారులు ఉన్నారు

## పిల్లలకు మొబైల్ ఫోన్ ఎంతో ప్రమాదకరం

-ప్రిన్సిపల్ రిన్సీ జార్జ్

-పిల్లలు చదువు పట్ల శ్రద్ధ వహించాలి

-కారస్పాండెంట్ నరేష్




**నాగర్ కర్నూల్ : జూలై 16 ప్రజా జ్యోతి** పాఠశాల విద్యార్థులు మొబైల్ ఫోన్ వాడడం ఎంతో ప్రమాదకరమని గీతాంజలి పాఠశాల ప్రిన్సిపల్ రిన్సీ జార్జ్ అన్నారు.బుధవారం జిల్లా కేంద్రంలోని గీతాంజలి ప్రాథమిక పాఠశాలలో డాక్టర్-రోగి అనే అంశంపై విద్యార్థులచే నాటక ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా ఫోన్ చూడడం వల్ల కళ్ళు పోయినట్లు నాటకం ప్రదర్శించి చిన్న పిల్లలకు ఫోన్ వల్ల జరిగే నష్టాలను వివరించారు. -పిల్లలు చదువు పట్ల శ్రద్ధ వహించాలని - కరస్పాండెంట్ నరేష్ పాఠశాల విద్యార్థిని,విద్యార్థులు చదువు పట్ల శ్రద్ధ వహించాలని,కొందరు విద్యార్థులు ఇంటిదగ్గర సెల్ ఫోన్ ఇస్తేనే భోజనం చేస్తామని తల్లిదండ్రులను ఇబ్బందులు పెడుతున్నారని,ఈ విషయం తమ దృష్టికి రావడంతో నాటకప్రదర్శనతో విద్యార్థులకు అవగాహన కల్పించి ఫోన్ వల్ల జరిగే నష్టాలను వివరించి ప్రతిజ్ఞ చేయించడం జరిగిందన్నారు. అన్నం తినేటప్పుడు, చదివే టప్పుడు ఫోన్ వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని విద్యార్థిని, విద్యార్థులకు సూచించారు. తోటి విద్యార్థులకు ఫోన్ వలన జరిగుతున్న నష్టాలు వివరించాలని కరస్పాండెంట్ నరేష్ అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు,విద్యార్థిని-విద్యార్థులు పాల్గొన్నారు.